# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 304, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -08 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## రెండు రోజుల్లో పదవి నుంచి దిగిపోనున్న ట్రూడో..
# మీడియా ముందు కన్నీటి పర్యంతం



న్యూఢిల్లీ : కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరో రెండు రోజుల్లో తన పదవి నుంచి దిగిపోనున్నారు. మార్చి 9వ తేదీన ఆయన స్థానంలో లిబరల్ పార్టీ కొత్త నేతను ఎన్నుకోబోతోంది. ఈ నేపథ్యంలో ప్రధానిగా చివరిసారి కెనడా ప్రజలను ఉద్దేశించి ట్రూడో గురువారం మాట్లాడారు. విలేకరుల సమావేశంలో భావోద్వేగానికిలోనై కన్నీరు పెట్టుకున్నారు.

## ఎప్పటికీ గెలవని
# యుద్ధం మొదలుపెట్టారు.. కేంద్రంపై స్టాలిన్ విమర్శలు



న్యూఢిల్లీ : : జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు- కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ విధానంతో హిందీని తమపై రుద్దుతున్నారంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మరో పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పై మిగతా..2లో

## రూ. 4,08,647 కోట్లతో కర్ణాటక వార్షిక బడ్జెట్...
# సినిమా టికెట్లపై కీలక నిర్ణయం తీసుకున్న సిద్ధరామయ్య ప్రభుత్వం

- సినిమా టికెట్ ధరలను రూ. 200గా నిర్ణయించాలనుకుంటున్న ప్రభుత్వం
- మల్టీప్లెక్స్ సహా అన్ని థియేటర్లలో ఇదే రేటు ఉంటుందన్న సీఎం
- మైసూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ నిర్మిస్తామని వెల్లడి



## ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం.



హైదరాబాద్ : : బీఆర్ఎస్ నేతలతో శుక్రవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్ సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీశ్రావు కవిత, పద్మారావు, నిరంజన్ రెడ్డి, తలసాని శ్రీనివవాస్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, మిగతా..2లో

## టీడీఆర్ ?బాండ్ల అక్రమాలపై సీఐడీ విచారణ.. మంత్రి నారాయణ

2లో



## "డ్రాగన్-ఏనుగు డ్యాన్స్".. మారిన చైనా స్వరం, భారత్‌కి స్నేహహస్తం..

2



2



## ఏపీ జల దోపిడీపై రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలి : హరీశ్‌రావు

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల దోపిడీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. బనకచర్ల ద్వారా మిగతా..2లో

# కుటుంబాలు వలస వెళ్లడం
# చూశాకే ఆ హామీ ఇచ్చాం

**హాస్టళ్ల పనితీరు మెరుగు, పాఠశాలల్లో చేరేవారి నిష్పత్తి, విద్యార్థులు-ఉపాధ్యాయుల నిష్పత్తి పెరుగుదలకు వచ్చే మూడేళ్లు కలిసి పనిచేద్దాం**

- సాగు, తాగునీటికి సంబంధించి పవన్ కల్యాణ్‌తో రెండుసార్లు చర్చించానన్న మంత్రి
- సీజనల్ హాస్టళ్ల పనితీరును మెరుగుపరుస్తామన్న మంత్రి లోకేశ్
- వలసల నివారణకు చరలు తీసుకుంటామని హామీ
- రాబోయే డీఎస్సీలో కర్నూలుకు ఎక్కువమంది ఉపాధ్యాయులు రాబోతున్నా
- కేజీ నుండి పీజీ వరకు ఒక కంట్రోల్ రూమ్ పెట్టి విద్యార్థులను ట్రాక్ చేస్తామని వెల్లడి



అమరావతి : ఆలూరు, ఆదోనిలో యువగళం పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో కుటుంబాలు మూకుమ్మడిగా వలసలు వెళ్లడం చూశానని, అవన్నీ చూశాకే ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు, తాగునీరు ఇస్తామని హామీ ఇచ్చానని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఒకే వాహనంపై 200 మంది వెళ్లడం కూడా గమనించానని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సాగు, తాగునీరు ఇచ్చే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.... మిగతా..2లో

## సర్కార్ గుడ్‌న్యూస్.. ఇక బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు..!

- సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- బీసీ కులగణన, రిజర్వేషన్ అంశాలపై మంత్రివర్గం చర్చించింది
- విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలకు వేర్వేరు బిల్లులకు తీర్మానం చేయాలని నిర్ణయించింది
- ఎస్సీ వర్గీకరణపై చట్టం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొంగులేటి తెలిపారు



హైదరాబాద్, మార్చి 7: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన సవరణ నివేదికను మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన మిగతా..2లో

## 10 వేల స్కూళ్లలో వన్? క్లాస్? వన్? టీచర్? విధానం.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

2లో



అమరావతి : : ఏపీలో పదివేల స్కూళ్లలో వన్?క్లాస్? వన్?టీచర్ విధానాన్ని తీసుకువస్తామని ఐటీ, విద్యశాఖ మంత్రి నారా లోకేశ్? ప్రకటించారు మిగతా..2లో

## ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా?: షర్మిల విమర్శలు

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చిన కూటమి
- జిల్లా స్థాయి వరకే పరిమితం అంటూ తాజాగా వెల్లడి
- ఇది మోసం చేయడమేనంటూ షర్మిల విమర్శలు
- రాష్ట్రస్థాయిలో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్

2



అమరావతి : ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కచ్చితంగా

# మారుతున్న రాజకీయం...!
# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దేనికి సంకేతం..?

**తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి**

- ఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి
- జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సత్తా చాటింది
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది
- కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది
- కాంగ్రెస్ కు కాకుండా పరోక్షంగా ఇతర అభ్యర్థులకు సహకరించిందన్న చర్చ
- కీలకమైన స్థానిక సంస్థల సమయంలో తాజా ఫలితాలు మింగుడు పడని పరిస్థితికి తీసుకువచ్చాయి



హైదరాబాద్ : తెలంగాణలో తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సత్తా చాటింది. మూడు స్థానాలకు గానూ రెండింటిని తన ఖాతాల్లో వేసుకుంది. తద్వారా బలమైన సందేశాన్ని ప్రత్యర్థి రాజకీయపక్షాలకు పంపినట్లు అయింది. ఈ ఫలితాలతో అనేక అంశాలు చర్చకు వస్తున్నాయి.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు దేనికి సంకేతం..?

తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అటధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా - నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ.. ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. మిగతా..2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా
# మీ తీరు మారదా?
### సీఎంపై బండి సంజయ్ ఫైర్

హైదరాబాద్ : రాష్ట్రంలోని మునిస్పాలిటీలలో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నెల వేతనం రూ.22 వేలు చెల్లిస్తుండగా, ఆ వేతనాన్ని రూ.16,600లకు తగ్గించడం



2లో

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా.. కొణిదెల నాగబాబు నామినేషన్



అమరావతి : : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి వనితారాణికి నామినేషన్ పత్రాలు అందజేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని నారా లోకేష్, పల్లా శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు బలపరిచారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## తరిమెల బైపాస్ కెనాలు కాలువకు నిధులు కేటాయించి

### సలకముచెరువులోని జితిమ్మరాయుల చెరువులో నీటీనిల్వఉండేటట్లు చూడాలి

### డి.చిన్నప్పయాదవ్ సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు




సింగనమల ( జనం రిపోర్టర్ ): మండలంలోని సలకంచెరువు గ్రామంలో సిపిఐ నూతన గ్రామ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,గత 30 సంవత్సరాలుగా సలకం చెరువులోని తిమ్మరాయలచెరువులోనీరు లేక చెరువు లోతట్టు ప్రాంతం కంపచెట్లతోనిండిపోయింది.మరోపక్క ఆయుకట్టు ప్రాంతం దాదాపు 500 ఎకరాలపైగా కంపచెట్లతో నిండిపోయి బీడు భూములు వెలవెలబోతున్నాయి ఈ చెరువుకు తరిమెల బైపాస్ కెనాల్ కాలువ నుంచి




చివరిఅయుకట్టు సలకంచెరువువరకు బైపాస్ కెనాల్ కాలువకుగతములో నిధులు కేటాయించినాకొంత మందిమాజీ ప్రజాప్రతినిధుల వలననిధులు వెచ్చించక దుర్వినియోగం అయిపోయినాయి ఇప్పటికైనాసరైన పద్ధతిలో నిధులు వెచ్చించి కాలువ ఆధునికరణ పనులు చేస్తే సలకం చెరువు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ భూగర్భ జలాలు పెంపొంది త్రాగునీరు సాగునీరుకు పుష్కలంగా ఉంటాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ చూపి తిమ్మరాయల చెరువుకు నీటితో నింపాలి మరోపక్క 1997సఃలో 40 లక్షల రూపాయలతో అప్పటి ప్రభుత్వం నిధులు కేటాయించి సింగనమల చెరువు మరువపారె నీటిని తరలించడానికి సలకం చెరువుకు కాలువను ఏర్పాటు చేసినాఆ కాలువ కూడా శిథిలమైపోయినది ఇప్పటికైనా ఆ కాలువను పునరుద్ధరించాలని చెరువు నీటితో నింపితే చుట్టుపక్కగ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాల వలసలు పోకుండా వ్యవసాయ పనులు కూలి పనులు చేసుకునే దానికి వీలు ఉంటుందని ప్రభుత్వానికిసీపీఐగా డిమాండ్ చేస్తున్నాం. సీపీఐ నూతనగ్రామశాఖాకార్యదర్శిబీ కోనప్ప,శాఖాసహయకార్యదర్శి,కుళ్ళాయప్ప, 11మంది గ్రామకమిటిసభ్యులుగాన్నుకోవడముజరిగింది.ఈకార్యక్రమములో రైతుసంఘము నియోజకవర్గఅధ్యక్షులు ,మధుయాదవ్,చేనేతకార్మికసంఘముమండలకార్యదర్శి చేనేతమధు, రైతుసంఘముమండలకార్యదర్శి మంధలబయన్న,రంగయ్య,లక్ష్మి,కుళ్ళాయమ్మ,రాజేశ్వరీ,లక్ష్మిదేవి తదితరులుపాల్గోణడమైనది.

## ఫీల్డ్ అసిస్టెంట్ నియమాన్ని రద్దు చేయాలి...సీపీఐ నాయకులు




నార్పల ( జనం రిపోర్టర్ ): మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ సర్పంచ్ సుప్రియ తీర్మానం లేకుండా జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాన్ని రద్దు చేయాలని శుక్రవారం ఎంపీడీవో గంగావతి సిపిఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి గంగాధర మాట్లాడుతు మేజర్ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం లో కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్ల ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం జరిగిందన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన దళిత సర్పంచ్ మన్నీల సుప్రియ ఎలాంటి గౌరవం




లేకుండా కించపరుస్తూ ఆమె సంతకం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నార్పల ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంపైన తక్షణమే విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుని సక్రమంగా నిబంధనలకు లోబడి ఫీల్డ్ అసిస్టెంట్ ని నియమించాలని సిపిఐ పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాము.అలా లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు సుధాకర్ సూరి గుగుడు పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ లకు వేతనాలు పెంచాలి



రేపల్లె.. ( జనం రిపోర్టర్ ): అంగన్వాడీలా వేతనాలు పెంపుదలచేయాలని,ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ మార్చి10వ తేదీ విజయవాడ ధర్నా డిమాండ్స్ తో సిడిపిఓ ఎం.సుచిత్ర కి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటీయూగా వినతిపత్రం అందజేయడం జరిగిందిలి ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ,సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ పెంచబోతున్నట్లు ప్రకటించింది స్వాగతిస్తున్నాము... కానీ అదే సందర్భంలో పెరిగినా ధరల ప్రకారం అంగన్వాడీలుకు వేతనాలు పెంచాలని, గ్రాంట్యూటీ అమలుకు స్పష్టతతో జీ.వో, మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జీ.వో ఇవ్వాలని,వర్కర్స్ హెల్పర్స్ అందరికీ సంక్షేమ పథకాలు అమలుచేయాలని,హెల్పర్లు ప్రమోషన్ గైడ్లైన్స్ రూపొందించాలని,పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు ఇవ్వాలని, 164 సూపర్వైజర్ పోస్టులను ఇవ్వాలని , ప్రీస్కూల్ బలోపేతానికి బడ్జెట్ కేటాయించాలి,సాధికారత సర్వేలో ప్రభుత్వం ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలని,7 నెలలునుండి 3 సం. లోపు పిల్లలకు ఈకేవైసీ, పోటో క్యాప్సిర్, ఓటిపి రద్దుచేయాలి,అంగన్వాడి సెంటర్లకు హాఫ్ డే స్కూల్ మార్చి 15 నుండి అమలు చేయాలని మే నెలలో మినీ వర్కర్లకు కూడా సెలవులు ఇవ్వాలని మే నెల అంతా సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో విజయవాడలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు,42 రోజులా సమ్మె అప్పుడు అంగన్వాడీల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి గారు అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తారని అంగన్వాడీలందరూ ఆశతో ఎదురుచూస్తున్నట్లు తెలిపారు...

## పంచాయతీలలో

## నీటి సమస్యను పరిష్కరించండి : సి పీ ఐ ఎం ఎల్




వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ): వేలేరుపాడు మండలం కొర్రాజుల గూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల స్థాయి ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జిల్లా నాయకులు కట్టం వీరా స్వామి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్, పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు మాట్లాడుతూ, వేలేరుపాడు మండలం లో తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడిందని, ముఖ్యంగా, కమ్మరి గూడెం , మేడేపల్లి, అల్లూరి నగర్, కోయ మాధవరం, ఒంటిబండ, రామవరం, చెరువు గొల్లగూడెం, గుండ్లవాయి , సొందే గొల్లగూడెం, రెడ్డిగూడెం, బండ్లబోరు, కన్నాయి గుట్ట, తిరుమలాపురం, తదితర గ్రామాలలో అనేక సంవత్సరాల నుండి ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించ లేదని, జిల్లాస్థాయి మండల అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని సమావేశం లో ఆరోపించారు,గత వైసిపి ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులను సర్పంచ్ ల అధికారాలను లాగేసుకొని, మంచి నీరు మౌలిక సదుపాయాలు కల్పించక పోగా సమస్యలు పరిష్కరించ కుండా అన్యాయం చేసిందని దుయ్యబట్టారు , పెద వాగుప్రాజెక్టు కట్టతెగిపోయి జలాలు ఇంకిపోయి ప్రజలకు మంచినీరు, పశువులకు నీళ్లు దొరకని పరిస్థితి అని ఈ సమస్యను ప్రభుత్వం గుర్తించి యుద్ధ ప్రాతిపదికన ఆర్ డబ్ల్యూ ఎస్ , జిల్లా పరిషత్,మరియు ఐటిడిఏ, మండల పరిషత్, నిధులను కేటాయించి గ్రామాలకు మంచినీరు అందించాలని, ముఖ్యంగా రామవరం, మేడేపల్లి పంచాయతీలకు పెద వాగు ప్రాజెక్ట్ నీరే ప్రాణాదారం అని ఈ ప్రాజెక్ట్ ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు కొట్టుకు పోవడం తో రైతులకు నీరు కరువయ్యి చాలా మటుకు పంటలు నాశనం అయ్యాయని పేర్కొన్నారు,ఐతే నీటి సమస్యను త్వరిత గతిన పూర్తి చేయని ఎడల వందల మందితో కలిసి పెద్ద ఎత్తున సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యం లో ధర్నాలు, ఆందోళనా కార్యక్రమాలు చే పడతామన్నారు . ఈ కార్య క్రమంలో పార్టీ డివిజన్ మండల నాయకులు ఎస్ కే మున్ని,కార్యకర్తలు వి వెంకట రాముడు, రాజులు,రమాదేవి రమేష్,ధర్మరాజు, సురేష్, సీతయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే - డ్రైడే "

## ప్రజలు గృహ పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలి







బాపట్ల జిల్లా ( జనం రిపోర్టర్ ): బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 10 వ వార్డు ప్యాడిసన్ పేట నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " ఫ్రైడే - డ్రైడే " కార్యక్రమమును మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీతో ప్రారంభించారు. వార్డు మొత్తం తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు గృహ పరిసరాలను ఎప్పుడు కూడాను శుభ్రం గా ఉంచుకోవాలని, ఇంట్లో పనికి రాకుండా ఉపయోగములోలేని పాత టైర్ లు,పాత కూలర్ లు, తాగి పారేసిన కొబ్బరి బొండాలు,ఉపయోగములో లేని బావుల, నీటి తొట్టెల నందు దోమలు మరియు దోమల లార్వా అధికంగా ఉత్పత్తి అవుతుందని వాటిని గుర్తించి తొలగించాలని అయన అన్నారు. ఈ పైవాటిని తొలగించడం ద్వారా తగు జాగ్రత్తలు పాటించి డెంగ్యూ మలేరియా లాంటి భయంకరమైన జ్వరాలు వ్యాదుల నుండి రక్షణ పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మున్సిపాలిటీ భూ కబ్జాలపై

## హైకోర్టు తీర్పుతో సిపిఐ ఆందోళన తాత్కాలిక విరమణ

### కబ్జాదారులపై చర్య తీసుకునే వరకు న్యాయ పోరాటంతో

### పాటు దశల వారి ప్రత్యక్ష పోరాటాలకు

### సిద్ధమవుతాం.కె.విజయరాములు.సిపిఐ జిల్లా కార్యదర్శి.




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో కబ్జా మాఫియాలపై చర్యలు తీసుకునే వరకు సిపిఐ పోరు ఆగదని ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు దశలవారీగా ఉధృత ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయ రాములు హెచ్చరించారు. ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ భూములు వీధి రోడ్డులు 10 శాతం ప్రభుత్వం స్థలాలు ఆక్రమణలు కబ్జాలను ఆపాలని, బాబా కాలనీలో రోడ్డుపై అక్రమ నిర్మాణం చేస్తున్న మాజీ ఎంపీపీ బంగారు శీను పై చర్యలు తీసుకోవాలని, కబ్జాదారులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న మున్సిపల్ అధికారులపై రిజిస్టర్ పై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నేతృత్వంలో గత తొమ్మిది రోజులుగా ఆత్మకూర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక ఆందోళన శిబిరం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు రోడ్డుపై అక్రమ నిర్మాణం చేస్తున్న మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పై హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ దాఖలు చేశారు.దీనికి గౌరవ హైకోర్టు నాలుగు వారాల్లో సమగ్ర రిపోర్టు అందజేయాలని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఆదేశాల తీర్పును వెలువరించింది. ఈ తీర్పును గౌరవిస్తూ సిపిఐ నిరవధిక ఆందోళన తాత్కాలికంగా విరమిస్తున్నామని ప్రకటించారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు స్థలాలు రోడ్లు ప్రభుత్వానికి ప్రజలకు దక్కేవరకు కబ్జా కోరులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తూనే మరో పక్క రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులకు ఫిర్యాదులు అందజేస్తూ, మరో మారు దశలవారీగా కలిసొచ్చే ప్రజా సంఘాలను కలుపుకొని ఉధృత పోరాటాలకు సిద్ధమవుతామని పిలుపునిచ్చారు.సిపిఐ నిర్వహించిన పది రోజుల పోరాటం అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించిందని నయా రాజకీయాల ప్రజా సేవకుల ముసుగులో అరాచక నేతలతో మోసపోయిన బాధితులకు గుండెల నిండా మనోధైర్యం పెరిగిందని అన్నారు. అధికార,ధనమదంతో విర్రవీగిన వాళ్లకు సైతం ఈ పోరాటం చెమటలు పట్టించిందని అన్నారు. ఈ పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అన్ని రకాల కుట్రలు చేశారని అయినా ప్రజల పరోక్ష బలంతో పోరాటం సాగుతుందని అన్నారు.ఇప్పటికైనా పునర్ ఆలోచించి ఆక్రమించిన స్థలాలను రోడ్లను ప్రభుత్వానికి అప్పజెప్పాలని లేనిచో అక్రమ దారులుగా విలువలు లేని రాజకీయ జోకర్లుగా మారుతారని జోస్యం చెప్పారు. ఈ పోరాటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సంఘీభావం తెలిపి వెన్ను దన్నుగా నిలిచిన ఆత్మకూరు పట్టణ ప్రజలకు మీడియా మిత్రులకు కలిసొచ్చిన ప్రజాసంఘాల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు టి.శ్రీహరి, మోష, సిపిఐ సీనియర్ నాయకులు నరసింహ శెట్టి, సిపిఐ అమరచింత మండల కార్యదర్శి ఏ.అబ్రహం, సిపిఐ నాయకులు ఎస్,శ్యాం సుందర్,లక్ష్మీనారాయణ శెట్టి, ఏ.భాస్కర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతుబ్, నేతలు కార్యకర్తలు సౌలు,వినోద్, లక్ష్మీనారాయణ,రంగన్న, బాలస్వామి,గీతమ్మ,మంగ, భారతి ,కళావతి తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' పనులు పరిశీలన





శింగనమల ( జనం రిపోర్టర్ ): మండల పరిధిలోని పెరవలి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ద్వామా పీడీ సలీమ్ బాషా శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇందులో భాగంగా కూలీలు చేస్తున్న ఫారం పాండ్ పనులను పరిశీలించి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి నిర్ధేశించిన పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఫారం పాండ్ల పనులే చేయాలన్నారు. ఎందుకంటే ఇప్పుడు ఫారం పాండ్ల పనులు చేయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ ఉండటంతో పాటు భూమీలోకి నీరు ఇంకే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా అక్కడే ఉన్న రైతుకు ఫారం పాండ్ వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### చంద్రప్ప తండా లో ప్రజా సమస్యలపై

## సర్వే చేపట్టిన సిపిఎం నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): వనపర్తి జిల్లా అమరచింత మండల్ చంద్రప్ప తండా గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ప్రజా సమస్యల పైన సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ ఎన్ రమేష్, మండల్ నాయకులు ఎస్.అజయ్, డి. నర్సింహా, వి.రవి నాయక్, కె.రాఘవ మాట్లాడుతూ చంద్రప్ప తాండ గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్య , సీసీ రోడ్ల సమస్య, ఉపాధి హామీ పథకం కింద వేయవలసిన నక్షబాట గల రోడ్లన్నీ ఇప్పటివరకు వేయలేదు, గతంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం గానీ, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను విస్మరించిన పరిస్థితి ఉందని, పేరుకు మాత్రమే ట్రైబల్ గ్రామపంచాయతీని ఏర్పాటు చేసినప్పటికీ ఐదు సంవత్సరాలు పూర్తయిన నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని వారు అన్నారు. గ్రామపంచాయతీ కి సొంత బిల్డింగ్ నిర్మించకపోవడం విడ్డూరమన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు పనులను వెంటనే చేపట్టాలని, ఉపాధి హామీ పథకం కింద చిన్నచింతకుంట వెళ్లే రోడ్డుని నక్ష బాట రోడ్డుని వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులు నివాసముంటున్న తాండాలో నేటికీ లో వోల్టేజ్ సమస్య ఉన్నప్పటికీ కరెంటు అధికారులు స్పందించలేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ గారు స్పందించి గిరిజన ప్రజల గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ నాయకులు వెంకటేష్ నాయక్, పుల్య నాయక్, హరియా నాయక్ర , లింగ నాయక్, రవి నాయక్, పాళ్య నాయక్, పాండు నాయక్, బి. తిరుపతి, రమేష్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ లో

## జోరుగా సాగుతున్న అక్రమ ఎర్ర మట్టి తవ్వకాలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ చుట్టూ గుట్టలు ఉండడం ఇష్టం లేదేమో కొంతమంది అధికారులకు, నాయకులకు... వారికి తెలుసు గతంలో అక్రమ ఎర్ర మట్టి తవ్వాకాల్లో పట్టుబడ్డ టిప్పర్లు, జెసిబి లు అని తెలిసి కూడా మల్లి అవే టిప్పర్ లు, జెసిబిలతో మెడికల్ కాలేజీ పేరుతో గుట్టలు తవ్వుతున్నా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు..అసలు గుట్టలు కాపాడాల్సిన అధికారులే గుట్టలు తవ్వే అవకాశం కల్పిస్తున్నారు అంటే ఏమనుకోవాలి... మెడికల్ కాలేజీకి ఎర్ర మట్టి అవసరం ఉంది అంటే అ కాంట్రాక్టర్ అక్కడే అల్టార్నెట్ చూసుకోవాలి, అంతే గానీ, మెడికల్ కాలేజీ కడుతున్నారు కదా అని గుట్టలు నాశనం చేయమని కాదు కదా....అలా అయితే రోజుకు ఎన్నో ప్రభుత్వ కట్టడాలు, ప్రయివేట్ కట్టడాలు ఎన్నో కడుతుంటారు అలా అని ఎర్ర మట్టి అవసరం ఉంటుంది కదా.... అన్నింటికి ఎర్ర మట్టి అవసరం ఉంటుంది మరి గుట్టలు తోవ్వడమే పరిష్కారమా...? ఒక్కసారి ఆలోచించండి...కేవలం తిప్పర్లకు, జెసిబి లకు పని కల్పించాలి అంతే దానికి తోడు రాజకీయ నాయకులు, వారి పలుకుబడి ని ఉపయెగించి. అక్రమంగా ఎన్ని సార్లు పట్టుబడ్డా అవే టిప్పర్ లకు జెసిబిలకు అవకాశం అలిపించటానికి గుట్టలు నాశనం చేస్తున్నారు...దయచేసి ఇలా గుట్టలు తోవ్వుకుంటూ పొతే ప్రకృతి నాశనం చేయటమే అవుతుంది కాబట్టి ఉన్నంతాధికారులు ఈ గుట్టలను కాపాడాలని ఇక నైనా ఈ ఎర్ర మట్టి తోవ్వాకాలు అపి గుట్టలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు....

## పెద్దపల్లి నుండి కూనారం వెళ్లే రైల్వే ఓవర్ బ్రిడ్జిని పరిశీలించిన

## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ......



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:మార్చ్ 07. పెద్దపల్లి నుండి కూనారం వెళ్లే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ . ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, పనులను వేగవంతం చేయాలని, రైల్వే అధికారులకు శరవాణి ద్వారా సందేశాలు పంపి తగిన సూచనలు చేశారు. అధికారులతో మాట్లాడిన ఎంపీ, బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం



లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా సమయపాలనకు కట్టుబడి ఉండాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అందుబాటులో లేని అసిస్టెంట్ లేబర్ ఇంచార్జ్ అధికారి రోజా పడిగాపులు కాస్తున్న భవన నిర్మాణ కార్మికులు



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : నెల రోజులుగా అసిస్టెంట్ ఇన్చార్జి లేబర్ అధికారి అందుబాటులో లేకపోవడం తో ప్రజలకు తిప్పలు తప్పడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ ఆరోపించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రెండవ అంతస్తులోని అసిస్టెంట్ లేబర్ అధికారి ఏ ఎల్ ఓ ఇన్చార్జిగా ఉండడంతో నెలరోజులుగా ఆఫీసుకు రాకపోవడంతో వందలకొద్ది క్లైమ్ లు పెండింగ్ ఉండడంతో పాటు రోజువారీగా తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన భవన నిర్మాణ కార్మికులసమస్య లు ఎవరికి చెప్పు కోవలో తెలియక అయోమయంలో గందరగోళంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అజయ్ ఆరోపించారు. రెగ్యులర్ జోగులాంబ గద్వాలకుఉన్న వేణుగోపాల్ ఇన్చార్జిగా వనపర్తి కి ఉన్న ప్పటికీ నెల రోజులుగా వనపర్తి లేబర్ %

## స్థానిక సమస్యలపై సిపిఎం పోరాటం




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : గ్రామపంచాయతీ కార్యదర్శులు స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని పామ్ రెడ్డి పల్లి గ్రామ సమస్యల పరిష్కరించాలని పంచాయతీ ఆఫీస్ ముందు శుక్రవారం సిపిఎం నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటేష్ మండల నాయకులు శంకర్ మాట్లాడుతూ అమరచింత మండలంలోని పామ్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీ దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజా సర్వే చేయడం జరిగింది. పలు సమస్యలు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామంలో నూతన వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు మంచినీళ్లు అందించాలని మరియు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను అమరచింత పోస్ట్ ఆఫీస్ దగ్గర ఇస్తున్నారు. వృద్ధులు ఒంటరి మహిళ పెన్షన్ల కోసం నడుచుకుంటూ అమర్చింత వస్తున్నారు. కనుక గ్రామపంచాయతీ దగ్గర కౌంటర్ ఓపెన్ చేసి అక్కడే పెన్షన్లు ఇవ్వాలని కోరారు. మరియు గ్రామంలో కొన్ని ఏరియాలో సీసీ రోడ్లు లేక మొరుగునీళ్లు రోడ్లపై ఆగుతున్నాయి కనుక సిసి రోడ్లు వెయ్యాలని డ్రైనేజీ గ్రామపంచాయతీ ఆఫీస్ నుండి మరికల్ రోడ్డు వరకు నిర్మాణం చేయాలని అదేవిధంగా గుడి నుండి నర్వ వెళ్లే దారిలో రోడ్డును క్లీన్ చేసి ప్రజలకు దారి చేయాలి కొంత కబ్జాకు గురి కావడం జరిగింది. అధికారులు స్పందించి రోడ్డును కాపాడాలని, బ్లీచింగ్ పౌడర్ గా వేయాలని దోమల బెడద కోసం కెమికల్ పొగా ఊరు మొత్తం వేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి శర్పుదిన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి మోహన్ నాయకులు రాజు నాగరాజు మహేష్ అశోక్ బాలకృష్ణ శివకాంత్ రంగారెడ్డి మొగిలి అమ్మ అనంతమ్మ సరితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహాలను ప్రారంభించిన స్పెయిన్ దేశస్తులు







గార్లదిన్నె మండల, ( జనం రిపోర్టర్ ) : పరిధిలోని లోలూరు గ్రామంలో ఆర్ డి టి సహకారంతో నూతనంగా నిర్మించిన20 గృహాలను శుక్రవారం స్పెయిన్,దేశస్తులు ప్రారంభించినట్లు రీజనల్ డైరెక్టర్ లక్ష్మణరావు తెలిపారు వారు మాట్లాడుతూ కుటుంబంలో భార్యాభర్త సమానం మహిళలను గౌరవించాలి ఇద్దరు కలిసిమెలిసి ఉన్నప్పుడు కుటుంబ అభివృద్ధి అవుతుంది పిల్లలను బాగా చదివించాలని వారు తెలియజేశారు, అన్ని మౌలిక వసతులతో కూడిన గృహాలు నిర్మించారని లబ్ధిదారులు బాగా నిర్మించుకోవడం జరిగిందని ఆర్డిటి సమస్తపేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఎటి ఎల్ సుధాకర్ తెలిపారు వారు మాట్లాడుతూ కుటుంబం ఆర్థికంగా ఉండాలంటే పొదుపు చాలా అవసరమని నేటి పొదుపు రేపటి అవసరాలకు అవసరమని వారు తెలిపారుఈ కార్యక్రమంలో సప్పనర్స్ ఏరియా టీమ్ లీడర్ సుధాకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ అమర్నాథ్,రెడ్డి,వన్నూరు స్వామి, కృష్ణారెడ్డి, రీజినల్ ఇంజనీరు జ్యోతి, స్వర్ణలత ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దేవరపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికిభూమి పూజ



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం అధికారులు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం దేవరపల్లి గ్రామంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ నల్లగొండ శ్రీనివాసులు పరమేష్ రహమతుల్లా మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే గర్వకారణం అని అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు. ఆత్మకూరు మండలంలోని దేవరపల్లి గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసుకుని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారైనా మ%శీ%డ్ల హనుమంతు (ఇందిరమ్మ ఇంటి )నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. మండల ఎంపీడీవో శ్రీ పాద్, పంచాయతీ సెక్రెటరీ నరేష్,నాయకులు గ్రామ అధ్యక్షుడు గోవర్ధన్ సత్యం మన్నయ్య సోమంజి వెంకటేష్ పరమేష్ ఆంజనేయులు స్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ రాజ్యమని, ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేద అందరికీ ఇల్లు కల్పించడమే ఇంద్రమ్మ రాజ్యం ముఖ్య లక్షణం అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో నేడు 21 మంది ఐపిఎస్ అధికారులు బదిలీ అయ్యారు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఈ మేరకు రాష్ట్ర డిజిపి ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో అడిషనల్ డిజితో పాటు ఇద్దరు ఐజిపిలు, ఇద్దరు డిఐజిలు , ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు..ఇక కరీంనగర్ సిపిగా గౌస్ ఆలం నియమితులయ్యారుబదిలీ అయిన అధికారుల వివరాలు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలంతెలంగాణలో నేడు 21 మంది ఐపిఎస్ అధికారులు బదిలీ అయ్యారు.. ఈ మేరకు రాష్ట్ర డిజిపి ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో అడిషనల్ డిజితో పాటు ఇద్దరు ఐజిపిలు, ఇద్దరు డిఐజిలు , ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు.. ఇక కరీంనగర్ సిపిగా గౌస్ ఆలం నియమితులయ్యారు.బదిలీ అయిన అధికారుల వివరాలు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలంఅదనపు డీజీ (పర్సనల్ ) గా అనిల్ కుమార్. ఎస్పీఎఫ్ డైరెక్టర్గా ఆయనకు అదనపు బాధ్యతలు సీఐడీ ఐజీగా ఎం. శ్రీనివాసులువరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్ నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధుశర్మ భువనగిరి డీసీపీగా ఆకాంక్ష యాదవ్ మహిళ భద్రతా విభాగం ఎస్పీగా చేతన నార్కొటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్ కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్ రాజన్న సిరిసిల్ల ఎస్పీగా జీఎం బాబా సాహెబ్ వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్ మంచిర్యాల డీసీపీగా ఎ.భాస్కర్ సూర్యాపేట ఎస్పీగా కె.నర్సింహ హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లిఎస్ఐబీ ఎస్పీగా సాయి శేఖర్పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్సీఐడీ ఎస్పీగా రవీందర్ డీజీ (పర్సనల్ ) గా అనిల్ కుమార్. ఎస్పీఎఫ్ డైరెక్టర్గా ఆయనకు అదనపు బాధ్యతలుసీఐడీ ఐజీగా ఎం. శ్రీనివాసులువరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్నిజామాబాద్ సీపీగా సాయి చైతన్యరామగుండం సీపీగా అంబర్ కిషోర్ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధుశర్మభువనగిరి డీసీపీగా ఆకాంక్ష యాదవ్మహిళ భద్రతా విభాగం ఎస్పీగా చేతననార్కొటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్రసంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్రాజన్న సిరిసిల్ల ఎస్పీగా జీఎం బాబా సాహెబ్వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్మంచిర్యాల డీసీపీగా ఎ.భాస్కర్సూర్యాపేట ఎస్పీగా కె.నర్సింహహైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లిఎస్ఐబీ ఎస్పీగా సాయి శేఖర్పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్సీఐడీ ఎస్పీగా రవీందర్ బదిలీలు అయినారు.

## రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ గా అంబర్ కిషోర్ ఝా...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 07. రామగుండం పోలీస్ కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝా ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న అంబర్ కిషోర్ ను రామగుండం కు, రామగుండం పోలీస్ కమిషనర్ గా పనిచేసిన శ్రీనివాసులును సిఐడికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న గౌస్ ఆలం ను కరీంనగర్ సీపీగా బదిలీ చేశారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఎస్పీ గాను 2012 వరంగల్ ఓఎస్డి, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా పనిచేసి కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. డీఐజీగా పదోన్నతి పొందిన అంబర్ కిషోర్ ఝా రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. ఎడాది నుండి వరంగల్ సీపీగా పనిచేస్తున్నారు.

## బహుముఖ ప్రజ్ఞలు మహిళలు.



బాపట్ల జిల్లా ( జనం రిపోర్టర్ ) : మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందారని, ఇంకా చెందాలినీ కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలో ఉన్న మహిళా ప్రముఖులను రెడ్ క్రాస్ సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని కర్లపాలెం రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎం పరమానంద కుమార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్లపాలెం ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు మహారాణులు అన్నారు. మరియు ఊయల ఊపిన చేతులు ప్రపంచాన్ని పాలించగలరు అని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక కర్లపాలెం తాసిల్దారు సుందరమ్మను, ఎంపీడీవో ఆఫీస్ సూపర్నెంట్ రజిని, మండల విద్యాశాఖ అధికారులు విజయని ఎంపీడీవో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ కళ్యాణినీ ఘనంగా సన్మానించారు..

## మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల అన్నారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ( జనం రిపోర్టర్ ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో టీజిఓ జిల్లా కమిటీ, మహిళా, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశానికి ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... మహిళలు సమాజం పట్ల అవగాహనతోపాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యను అభ్యసించడంతోపాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. సామాజిక మాధ్యమాల వల్ల మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తోటి వారిని, కుటుంబాలలో మంచి మార్పులు తీసుకొచ్చే విధంగా మెసలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా చిన్ననాటి నుండి అమ్మాయిలను ప్రోత్సహించాలని ఆమె హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... నా జీవితంలో మొదటి గురువు తన తల్లి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన విధంగా సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలని కలెక్టర్ తెలిపారు. మగవారి విజయం వెనక మహిళల సహకారం తప్పక ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలో మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధిపట్ల ఉన్న అంకితభావానికి గర్విస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి, వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టర్ సిసి నరేందర్, డిపిఆర్ఓ సిబ్బంది సతీష్ కుమార్ లతో పాటుగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.బొమ్మారాస్ పేట్ ఆశ్రమ పాఠశాల మహిళల ఉపాధ్యాయులు చేసిన బంజార నృత్యం, భరత నాట్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. మహిళా దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేష్, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారులకు, కలెక్టరేట్, మున్సిపల్, రెవెన్యూ, విద్య, వైద్య, పోలీస్ మహిళా సిబ్బంది, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అంద జేశారు.కలెక్టరేట్ లో నిర్వహించిన రంగోలి, మ్యూజికల్ చైర్, చెస్ పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.

# దళిత,ఉపాధ్యాయురాలు ను కులం పేరుతో అవమానించి, వేధింపులకు గురిచేసిన ముగ్గురు ఉపాధ్యాయులను తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలి....

ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ను,ఎత్తు వేయాలి....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 07. అకారణంగా సస్పెండ్ గురి అయిన,,పెద్దపల్లి జిల్లా నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్ గా, విధులు నిర్వహిస్తున్న లింగంపల్లి శంకర్ పై సస్పెండ్ ఎత్తివేసి, యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో... శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జిల్లా కన్వీనర్ లంక సదయ్యలు మాట్లాడుతూ.. నిట్టూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న లింగమల్ల శంకర్, తన భార్య జ్యోతి అదే గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఉపాధ్యాయులు ఎస్. రోషన్ కుమార్, ఆర్. వినోద్, కె. సమ్మయ్య ల ద్వారా వేధింపులకు అవమానాలకు, అవహేళనకు గురవుతున్న తరుణంలో పెద్దపెల్లి పోలీస్ స్టేషన్లో, ముగ్గురు ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వారిపై దళిత మహిళ ఉపాధ్యాయురాలని వేధింపులకు గురి చేస్తున్నందుకు, పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయిందన్నారు. అది మనసులో పెట్టుకొని ఉపాధ్యాయురాలు జ్యోతి భర్త లింగమల్ల శంకర్ కు ఎలాంటి సంబంధం లేకపోయినా కుట్రపూరితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు రోషన్ కుమార్, వినోద్ సమ్మయ్యలు, లింగమల్ల శంకర్ అనే ఉపాధ్యాయుడు, పాఠశాలలో గుడ్ మార్నింగ్ బదులు జై భీమ్ అనిపిస్తున్నాడని, సంబంధంలేని విషయాన్ని రాద్ధాంతం చేశారని ఆరోపించారు. లింగమల్ల శంకర్ తన సతీమణి బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే లాంటి సామాజిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల పుస్తకాలను ఉచితంగా అందజేయడం తప్ప అన్నారు.వారు ఎలాంటి తప్పు నేరం చేయలేదన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తమపై నమోదు అయిందని తెలుసుకున్న ముగ్గురు ఉపాధ్యాయులు, అరెస్టు అయితామన్న భయంతో కౌంటర్ కేసు నమోదు చేయించాలని, కుట్రపూరీత ఆలోచనతో లింగమల్ల శంకర్ కుల మతపరమైన ప్రస్తావన తీసుకొస్తున్నాడని, తప్పుడు సమాచారాన్ని జిల్లా కలెక్టర్కు, డీఈఓ కు పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల చేత ఇప్పించారన్నారు. దశాబ్ద కాలానికి పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న భార్యాభర్తల పై ఏనాడు చిన్న ఆరోపణలు కూడా రాలేదని, నిట్టూరులో మాత్రం ఉపాధ్యాయులు తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల చేత ధర్నాలు చేయించి, కలెక్టర్ డీఈవోకు ఫిర్యాదు చేయిస్తున్నారని ఆరోపించారు. లింగమల్ల శంకర్ పై సస్పెండ్ ను ఎత్తి వేయించి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ,మహిళా టీచర్లు ఉద్యోగులు, అవసరాల కోసం శరీరాన్ని శీలాన్ని అమ్ముకుంటారని, అవమానపరిచి టీచర్ ను కులం పేరుతో దూషించిన ముగ్గురు ఉపాధ్యాయులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ, ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తక్షణమే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని, పోలీస్ అధికారులను కోరారు. పవిత్రమైన,ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న, ముగ్గురు ఉపాధ్యాయులపై, నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యుల,దృష్టికి, ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి, తీసుకువెళ్తామన్నారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులుమామిడిపల్లి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా కన్వీనర్ లంక సదయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, మంతెన లింగయ్యపాల రాజేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇగురాల కృష్ణయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్,జిల్లా కో కన్వీనర్లు దుబాసి బొందయ్య, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, పోగుల రంగయ్య, ఇండి బిల్లి రవీంద్ర కుమార్, పెగలపల్లి నారాయణ, కలవల రాజేశం,ఎండి నవాబ్,మేకల సురేష్ బూడిద సంపత్, దొమ్మటి శేఖర్, పుల్లూరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


FIRST INFORMATION REPORT
District: PEDDAPALLI
P.S: PEDDAPALLI
Year: 2025 FIR No: 100 Date: 28/02/2025
Acts and Section: 296(b), 78 R/w 3(5) BNS, Sec. 3 (1) (r) (s), 3 (2) (va) of SC & ST (POA) Act-1989, Amendment Act-2015.
Date From: Prior to 27/02/2025
Information received at PS: Date: 28/02/2025 Time: 13:00 hrs
General Diary Reference: Entry No.: Vol. 1, Time: 13:00 hrs
Information type: Written in Telugu
Distance and direction from PS: 4- KMs, West Beat No.: 1
Place: Zilla Parishad High School, Nittur (V)
Street/Village: ZPHS, Nittur
Nationality: Indian
Caste: SC Mala
Occupation: SGT, Nittur
Street/Village: Teachers Colony, Peddapalli
Area/Mandal: Peddapalli.
City/District: PEDDAPALLI
State: TELANGANA
Cell No.: 9573849622
Details of Known/Unknown accused with full particulars: Accused:-
1. S. Rohin Kumar, S.A(Bio Scince), caste Avusula, 2. R. Vinod, S.A(Maths), Caste Munnurkapu, 3. K. Sammaiah, S.A (Telugu), Yedav all are working at ZPHS Nittur.
3:55 PM

## ఖబర్దార్ పార్టీ మారిన ఎమ్మెల్యేల్లారా (10 ఎమ్మెల్యే లు ) నోరు అదుపులో పెట్టుకొండి, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : శుక్రవారం నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ మాట్లాడుతూ ఖబర్ధార్ పటాన్ చెరువు ఎం ఎల్ ఎ గూడెం మహిపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ లో ఎం ఎల్ ఎ గా గెలిచి బతకడానికి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ నీ దుర్భాషలాడి,అవమాన పరిచి,అప్రతిష్టపాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో, ప్రభుత్వం నుండి వస్తున్న పనులలో మొత్తం టిఆర్ఎస్ పార్టీ వారికి ఇస్తున్న ఓపిక పట్టినం, చేవెళ్ల నియోజకవర్గం లో ఎమ్మెల్యే యాదయ్య టిఆర్ఎస్ వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్న సహనంతో ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ నీ ఒక్క మాట అన్న ఊరుకునేది లేదన్నారు.దుర్భాషలాడిన గూడెం మహిపాల్ రెడ్డి నీ వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కోరతామని అన్నారు.త్వరలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కలిసి డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలని కోరతామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి.

## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట ( జనం రిపోర్టర్ ) : దమ్మపేట మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులుజారె ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రభుత్వ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు,వివిధ శాఖల సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిపై రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించి రహదారిని పరిశుభ్రంగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు.పరిశుభ్రత జీవితంలో ప్రతి వ్యక్తికి చాలా ప్రాముఖ్యమైనదని మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఆరోగ్యమే కాకుండా మన సమాజం కూడా శుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు కార్మిక సోదరులు కూడా ఎంతో కష్టపడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం కొందరి బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచి పంచాయితీ సిబ్బందికి సహకరించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ఈ నియోజకవర్గాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

## మున్సిపల్ ఎన్నికల ముందే సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులను పరిష్కరిస్తాం....

### బాధితులకు హామీ ఇచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 07. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ నివాసంలో మెమొరండం సమర్పించిన మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల కార్మికుల పిల్లలు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ ముందే మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరిస్తామని, ఇటి సమస్య పరిష్కారం కొరకై తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి తో ఇంతకముందే మాట్లాడడం జరిగిందని, త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని అన్నారని, సింగరేణి కార్మికుల పిల్లలు ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుంది అని అన్నారని, నా మీద ప్రేమ చూపి నన్ను గెలిపించిన మీకు ఖచ్చితంగా మీ సమస్య పరిష్కరిస్తాను. ఇది నా మాట, మీకు ఉద్యోగాలు తెప్పించే బాధ్యత నాది అని తెలియజేసినారు. అనంతరం మెమరండం సమర్పించిన వారు లక్క శ్రావణ్ గౌడ్, తిరుమల శ్రీనివాస్, రామిళ్ళ సందీప్, పున్నం వెంకటేష్, పర్తపల్లి హరీష్, ఇంజపెల్లి ఓం ప్రకాష్, సాయికిరణ్, ఈర్ల రాజయ్య, డిష్ బాబు మెమోరాండం ఇచ్చి వారి బాధను తెలియజేసుకున్నారు.

## సనాతన ధర్మం పేరుతో మళ్లీ తెరమీదికి మను ధర్మ శాస్త్రం

### మహిళా దినోత్సవ సభలో టి. ఉప్పలయ్య విమర్శ




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి : దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరుతో భారతదేశంలో మనుధర్మ సిద్ధాంతాన్ని, సతీసహగమనాన్ని, బాల్య వివాహాల్ని, వితంతు విధానాన్ని తీసుకు రావాలని చూస్తుందని, ఇది భరతమాత బిడ్డల్ని అవమానించడమేనని, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య విమర్శించారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హసన్పర్తి మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య మాట్లాడుతూ, నేడు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా మహిళలు అత్యంత క్రూరంగా దోపిడీకి వివక్షకు గురి అవుతున్నారని అన్నారు. మహిళలు పని ప్రదేశాలలో, ఇంట్లో తీవ్రమైన అవమానాలు వివక్ష, హింసను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో తీవ్రంగా విఫలమైనయని విమర్శించారు.మహిళా పోరాటాలు కార్మిక, ప్రజా పోరాటాలు మహిళలకు రక్షణగా నిలబడి, అనేక హక్కులను చట్టాలను మహిళలు సాధించుకోవడం జరిగింది. ఈ హక్కులు, చట్టాలను పాలకవర్గాలు అమలు చేయకుండా, ఉన్న హక్కులు చట్టాలను రద్దు చేస్తూ, తమ రహస్య జెండా అయినా, మనుధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగ అమలు చేయడానికి, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, అలాగే, సనాతన ధర్మాల పేరుతో మళ్లీ భారతదేశంలో సతీసహగమనాన్ని, వితంతు వ్యవస్థని కొనసాగించడానికి, గృహహింసను అరికట్టడానికి తెచ్చిన 498/ ఏ మహిళలకు అంతో, ఇంతో, ఉపయోగపడే చట్టాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తుందని టీ ఉప్పలయ్య విమర్శించారు మహిళలకు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని, మహిళల శ్రమను గుర్తించాలని,ఈ సందర్భంగా జరిగిన సభలో ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడడం జరిగింది.కాబట్టి మహిళలు, ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతిన భూని, రాబోయే కాలంలో జరిగే పోరాటాలలో పెద్ద ఎత్తున కదిలి, బిజెపి ఆర్ఎస్ఎస్ తీసుకొస్తున్న మహిళా వ్యతిరేక చట్టాలని విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమానికి హసన్పర్తి మండల అధ్యక్షులు అధ్యక్షత వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల కార్యదర్శి కార్యదర్శి బొంకూరు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీలత, ప్రణయ్, సునీత, దేవమ్మ, సుజాత, కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### నల్లగొండ శ్రీనివాసులు

### ఆత్మకూర్ టౌన్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు రహమతుల్లా



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గత ప్రభుత్వాలు దళితుల పై రాజకీయ వివక్ష చూయించారు 2011 జనాభా లెక్కల ప్రకారం దళితులు 1500 జనాభా ఉందని జనగణన జరిగి 14 సంవత్సరాలు గడిచిన తర్వాత ఇప్పుడు సుమారు 2000 పైన దళితుల జనాభా ఉంది. కనుక మున్సిపాలిటీ కేంద్రంలో జనాభా ధమాష ప్రకారం దళితులకు ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రెండు ఎస్సీ రిజర్వుడు వార్డు కౌన్సిలర్ సీట్లు కేటాయించబడాలి. కానీ ఒక్క వార్డు కౌన్సిల్ సీటు కూడా లేకపోవడం వల్ల దళితులకు చాలా అన్యాయం చేశారు.ఇక ముందు రాబోవు మున్సిపల్ ఎలక్షన్లలో దళితులకు న్యాయం చేయాలని అభిప్రాయాలు సంతకాల సేకరణలో భాగంగా ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ దళిత సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అభిప్రాయాలు సంతకాల సేకరణ భాగంగా ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మరియు రహమతుల్లా మాట్లాడుతూ దళితులకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం దళితులకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుంది అని ఈ సందర్భంగా వారి అభిప్రాయం తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ మాదిగ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ఆత్మకూర్ మున్సిపాలిటీ పట్టణంలో మాకు రెండు ఎస్సీ రిజర్వ్ వార్డ్ కౌన్సిలర్ కేటాయించాలని. అలాగే దళితులు అత్యధికంగా ఉన్న ఐదో వార్డును ఎస్సీ రిజర్వుడు చేయాలని తెలియజేస్తున్నాం ఆత్మకూరు గ్రామపంచాయతీ అయినప్పటి నుండి ఇప్పటివరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా సర్పంచ్ ఎస్సీ రిజర్వ్ రాలేదు. ఇప్పుడు మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా మున్సిపాలిటీ చైర్మన్ ఎస్సీ రిజర్వుడు రాలేదు ఇక ముందైన రాబోవు మున్సిపాలిటీ ఎలక్షన్లలో మున్సిపల్ చైర్మన్ ఎస్సి రిజర్వ్ చేయాలని ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు ప్రజాభిప్రాయాలు మరియు సంతకాలు సేకరణలో భాగంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తులసి రాజ్ యాదవ్ దళిత కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్నం కురుమూర్తి తిత్తుల చెన్నయ్య. ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు ఈర్లదిన్నె శీను వెంకట నర్సింగరావు రఘు గౌడ్ ఎండి రఫీ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు ఆర్ ఎఫ్ సి ఎల్ కు వర్తించవా....!

### ఉత్పత్తి మీద చూపెట్టే శ్రద్ధ కార్మికుల సమస్యల పరిష్కారం పై చూపెట్టండి...

### అన్ని సంఘాలను ఐక్యం చేస్తాం...!!

### ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యానికి ఏఐటీయూసీ డిమాండ్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : ఆర్ ఎఫ్ సి ఎల్ లో యూరియా ఉత్పత్తి ఉత్పాదకత మీద చూపెట్టే శ్రద్ధ. కార్మికుల వేతన, బోనస్, కార్మిక చట్టాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలని, ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ కడారి సునీల్ ఆర్.ఎఫ్.సి.ఎల్ యజమాన్యాని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి ఆర్ ఎఫ్ సి ఎల్ లో కరివేపాకు లాగా మారిందని "వాడుకోవడం విడిచిపెట్టడం" (యూస్ అండ్ త్రో) లాగా కార్మికుల బ్రతుకులు ఎలాంటి చట్టబద్ధ హక్కులకు నోచుకోకుండా వారి శ్రమ పరిశ్రమకు పెట్టుబడిగా మారుతుందని, కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నిరుద్యోగ యువత నిరాశకు లోనవుతున్నారు అని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ పరిశ్రమకు త్యాగం చేసిన పల్లెలు చిన్నబోయి చూస్తున్న అని అన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక చట్టబద్ధ హక్కులు లేక, మధ్య దళారీల వ్యవస్థ కొనసాగుతుందని అన్నారు. ట్రేడ్ యూనియన్లు కార్మికుల సమస్యలపై పోరాడాలని పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ ఎఫ్ సి ఎల్ పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ జీవోలు కార్మిక చట్టాలు, అమలు అయ్యే విధంగా చొరవ చూపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కై కార్మిక సంఘాల జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి, మళ్లీ ఉద్యమాలు ఉదృతం చేయడానికి రూపకల్పన జరుగుతుందని కడారి సునీల్, అన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం ఎల్లాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఈశ్వరి మేడం అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులుగా తనుశ్రీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా ఐదవ తరగతి విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభావతి, రాధాకృష్ణ, నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏ. ఎస్పీ, వరంగల్ రూరల్ ఓ ఎస్ డి గా పని చేశారు.అనంతరం ఎల్.బి నగర్ డిసిపీ గాను, ఎస్పీగా జగిత్యాల్ లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయినారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి సిపిఎం



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని మండలంలోని సుందరయ్య కాలనీ స్వర్ణపురి కాలనీ ఎన్టీఆర్ కాలనీ ఎస్టీ కాలనీలు ప్రభుత్వ భూములలో సుదీర్ఘకాలంగా నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెదకాకాని



సుందరయ్య కాలనీ లో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రజలు అడిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు సుందరయ్య కాలనీ లో దీర్ఘకాలంగా నివాసముంటున్న పేదలకు ఎల్ల పట్టాలు మంజూరు చేయాలని కాలనీలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కాలనీలు అంగన్వాడి స్కూలు ఏర్పాటు చేయాలని కోరారు ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎల్లపట్టాలిస్తానని వాగ్దానం చేసినందున గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు అర్హులైన పేదలకు ఎల్లపట్టాలు ఇస్తామని వాగ్దానం చేసిందని ఈ వాగ్దానాన్ని అమలు చేయాలని కోరుతూ మండల సిపిఎం కార్యదర్శి నాన్నకు నేను శివాజీ మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో అభ్యంతరం లేని భూమికి ఇళ్ల పట్టాలు ఇస్తాము అని ప్రభుత్వం వాగ్దానం చేసి ఇళ్ల పట్టాలు పై సంసిద్ధం చేసిన ఇంతవరకు ఇళ్ల పట్టాలి ఇవ్వకపోవడం అన్యాయం అని చెప్పారు కావున ప్రభుత్వం అధికారులు స్పందించి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పేదలు ఎ నివాసముంటున్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సాంబయ్య ఎస్.కె వస్లిం జట్టి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ యూత్ ఫెస్టివల్ లో నాగార్జున యూనివర్సిటీ కి మూడు పథకాలు






పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నేషనల్ యూత్ ఫెస్టివల్లో మెరిసింది. నోయిడా లోని అమిటి యూనివర్సిటీలో జరిగిన 38వ అంతర్ విశ్వవిద్యాలయాల నేషనల్ యూత్ ఫెస్టివల్ పోటీలలో మూడు పతకాలు సాధించి వర్సిటీ కీర్తిని రెట్టింపు చేసింది. అందులో మెహేందిలో మొదటి బహుమతిమైమ్ లో మూడో బహుమతి స్పాట్ ఫోటోగ్రఫీలో మూడవ బహుమతి సాధించాయని యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి విసి ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కే. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ జి. సింహాచలంలు వర్సిటీ యూత్ ఫెస్టివల్ జట్టును అభినందించారు. అలాగే జట్టు జాతీయస్థాయిలో పతకాలు సాధించేలా తర్ఫీదు ఇప్పించి కృషి చేసినందుకు కోఆర్డినేటర్ మురళీమోహన్ ను అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలతో పరస్పర సమాలోచన

## ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ....

### -రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 07. పాలకుర్తి మండలం తక్కలపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూలీల బాగోగులను అడిగి తెలుసుకుంటూ, వారి గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్న



ప్రధాన సమస్యలు అంశాలపై కూలీల నుండి మనాలి ఠాకూర్ సమాచారం పొందారు. గ్రామస్థుల సమస్యలను ప్రాముఖ్యతగా తీసుకుని, వాటిని శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదనంగా, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు గురించి కూలీలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య శ్రీ, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పథకం, ఆసరా పెన్షన్లు, విద్య, రైతు బంధు, రైతు బీమా, ఉపాధి హామీ పనులు వంటి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు లభించే ప్రయోజనాలను వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రామగుండం ఎమ్మెల్యే కుటుంబం పూర్తిగా ప్రజలతోనే ఉందని ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ స్పష్టం చేశారు.

## ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు....

### రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్...

### ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ.....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ.....




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 07. ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు.శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని




అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ప్రో- రాటా ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు.ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని, 10 శాతం



ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ, నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఓ వీర బుచ్చయ్య, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, డి ఎల్ పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు మహిళ సాధికారిక ర్యాలీ




పెదకాకాని గుంటూరు(జనం రిపోర్టర్) :కొత్తపేట పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో హై స్కూల్ బాలికలతో మహిళ సాధికారిత ర్యాలీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా స్కూలు విద్యార్థులు బాలికలు కొత్తపేట పోలీస్ స్టేషన్ నుండి ర్యాలీగా బయలుదేరి మహిళల యొక్క భాగస్వామ్యం నేడు పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో ముందు ఉండటమే కాకుండా కుటుంబ వ్యవస్థని చక్కదిండటంలో వారి పాత్ర వర్ణాతీతం ఇన్ని బాధ్యతలు మోస్తూ తల్లిగా చెల్లిగా అక్కగా ఇలా అనేక విధాలుగా స్త్రీ తన యొక్క గొప్పతనాన్ని సృష్టికి మూలంగా భావించే ఈ ప్రపంచంలో వారికి ప్రత్యేకమైన స్థానం కల్పించడం ప్రతి సంవత్సరం మహిళ దినోత్సవం గా జరుపుకోవటం స్త్రీలను గౌరవించడం పురుషుని లక్షణంగా భావించి వారి మీద జరుగుతున్న దాడులను వివిధ అగత్యాలకు స్త్రీలను బలి చేసుకోకుండా ఆడ శిశువు పుట్టగానే వారిని ప్రేమించి బాల్య వయసులో వివాహాలు జరగకుండా వారిపైన ప్రేమ మానవత్వాన్ని చూపించి సృష్టికి మూలం స్త్రీ కాబట్టి వారిని ప్రేమించే విధంగా మనం కూడా ముందుండాలని వారి ఆలోచనలను కొనసాగించే విధంగా ఉండాలని కొత్తపేట సీఐ .ఎస్ఐ . మహిళపోలీస్ వారు . వారి ఆధ్వర్యంలో ర్యాలీ లో పాల్గొని ర్యాలీలో భాగస్వాములు అయినందుకు సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు చిన్నతనం నుంచే ఆడపిల్లలకు అన్ని విద్యాబుద్ధులు నేర్పించి వారు ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి తిప్పర్తి శ్రీనివాస్



చొప్పదండి,(జనం రిపోర్టర్) :పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాల్లో,సామాజిక సేవలో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అంతేకాకుండా మహిళలు అంతరిక్షంలో కూడా తాను సైతం అంటూ పోటీ పడుతున్నారని వీణదరి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళా ఉపాధ్యాయినిలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.అలాగే మహిళా ఉపాధ్యాయినిలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా, పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించడానికి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నీ శాఖలో దళిత సర్పంచ్ కి గౌరవం ఎక్కడ..?

### - సర్పంచ్ సంతకం లేకుండానే ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం .

### - నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంలో ఎవరెవరు పాత్రదారులు

శింగనమల నియోజకవర్గం/నార్పల మండలం (జనం రిపోర్టర్) : నార్పల మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాన్ని రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీ పీ ఐ పార్టీ తరపున శుక్రవారం ఎంపిడీఓ గంగావతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు గంగాధర్ మాట్లాడుతూ మేజర్ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంలో కొందరు అధికారులు నాయకులతో కుమ్మక్కై రాజకీయ ఒత్తిళ్లకు, డబ్బుకు లొంగి నిబంధనలకు తిలోదకాలు దిద్ది, నార్పల గ్రామ పంచాయతీ సర్పంచ్ సంతకం లేకుండా తీర్మానాన్ని సృష్టించి ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం జరిగిందని వారు ఆరోపించారు. కేవలం దళిత మహిళ అనే కారణంగా సర్పంచ్ కు ఎలాంటి గౌరవ మర్యాదలు లేకుండా ఇష్టారాజ్యంగా కొందరు అధికారులు నాయకులతో చేతులు కలిపి మాకెవరు అడ్డు అంటూ వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపేమో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వం లో సర్పంచ్ లకు గౌరవం లేదు కూటమి ప్రభుత్వం లో సర్పంచ్ ను గౌరవిస్తూ నడుచుకోవాలని ఉపన్యాసాలు ఇస్తుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అధికార దుర్వినియోగంపై స్పందించి ఇందులో ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుని పంచాయతీ తీర్మానం లేకుండా నియమించిన ఫీల్డ్ అసిస్టెంట్ ని వెంటనే తొలగించి రాజ్యాంగ బద్ధంగా నిబంధనలకు లోబడి ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాన్ని నియమించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారి గుట్టు రట్టు చేయడానికి సిపిఐ పార్టీ ఎలాంటి వెనుకడుగు వేయబోదని హెచ్చరించారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో మందు (ఓపెన్ డ్రింకింగ్) తాగే వారిని పట్టుకున్న పెదకాకాని పోలీసులు.



పెదకాకాని(జనం రిపోర్టర్) :డ్రోన్ల గస్తీతో శివారుప్రాంతాల్లో మద్యం తాగుతున్న యువకుల్ని గురువారంరాత్రి పెదకాకాని పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు బుధవారం రాత్రి పెదకాకాని పోలీసులు గార్డెన్స్ ప్రాంతాల్లో డ్రోన్లతో గస్తీలు నిర్వహిం చారు. ఆయా ప్రాంతాల్లోని పొలాల్లో కొందరు యువ కులు మద్యం తాగుతున్నప్పుడు డ్రోన్ల సాయంతో గుర్తించి అరెస్టు చేశారు. ఇకనుంచి డ్రోన్ల సాయంతో గస్తీలు ముమ్మరం చేస్తామని పెదకాకాని సీఐ %ట్రా% నారాయణస్వామి గారు తెలిపారు.

## అంబేద్కర్ని అవమానించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### దళిత సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జలతో నిరసన

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్..



పెగడపల్లి (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నగునూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రపంచ మేధావి,నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమాన పర్చటం జరిగింది దానికి నిరసనగా మండలంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలుపుతూ నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీ రాజం, డి ఎచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, యమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు దీకొండ మహేందర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు బాలే అంజయ్య, యమ్ ఆర్ పి ఎస్ మండల ఇంచార్జీ కొత్తూరి బాబు,మోదుంపెల్లి అంజయ్య,శనిగరాపు ప్రవీణ్,బోమ్మేన ఆటో స్వామి,బొమ్మేన వినోద్, తడగొండ అంజయ్య,సుంకేప్ర తదితరులు పాల్గొన్నారు.

## మృతులకుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తి ప్రాంతానికి చెందిన మాజీ సర్పంచ్ బస్కూరి శ్రీనివాస్ తల్లి బస్కూరి పండ్ల వనక్క ఇటివల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం మేకల ఆనందం చిన్నమ్మ మేకల పద్మ అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారుఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కుటుంబ వ్యవస్థను చక్కదిద్దడంలో స్త్రీల పాత్ర వర్ణణాతీతం



చొప్పదండి(జనం రిపోర్టర్) :పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండడమే కాకుండా తల్లిగా,చెల్లిగా,అక్కాగా,ఆలిగా బాధ్యతలు నిర్వహిస్తూ కుటుంబ వ్యవస్థను చక్కదిద్దడంలో స్త్రీల పాత్ర వర్ణాతీతం అని పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ అన్నారు.చొప్పదండి మండలం జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయులను వంట పని సహాయక మహిళలను శాలువాతో సన్మానించి మెమొంటోతో సత్కరించారు.అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ....లైంగిక వేధింపులు మానభంగాలు అత్యాచారాలు దోపిడీ, దౌర్జన్యాలపై వివరణ ఇస్తూ అవగాహన కల్పించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొట్టమొదట ప్రపంచంలోని చికాగో న్యూయార్క్ ఓపెన్ రష్యా జర్మనీ ఐరోపా దేశాలలో ప్రారంభమైందని తెలిపారు తర్వాత భారత దేశంలో ఐక్యరాజ్యసమితిలో ప్రారంభమైందని తెలిపారు మహిళపై జరుగుతున్న అత్యాచారాల నిరోధకంపై మహిళల రక్షణ పై అనేక చట్టాలు ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలియజేశారు ఇట్టి రక్షణ చట్టాలను మహిళలు ఉపయోగించుకుని ధైర్యంగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకు ఎదగాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ సంగణభట్ల సురేందర్ సముద్రాల అంజయ్య బండపల్లి మల్లికార్జున్ పాల్గొన్నారు సన్మాన గ్రహీతలు గట్టు శ్రీవాణి మాధవరపు శారద సుంకే ఉమాదేవి కుంభాల రుషియేంద్రమని గుండు పుష్పలత తిప్పర్తి ఇందిరా గసికంటి యశోద లను మరియు వంట మనుషులు లంక దేవమ్మ లంక దుర్గమ్మ లంక మంజుల లంక అంజలీలను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి మేమంటోతో సత్కరించారు.

## ఫార్మసిస్టులకు శిక్షణ కార్యక్రమం...

### జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ అన్నప్రసన్నకుమారి.....



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం: మార్చి 07. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న ఫార్మసిస్టులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు. జిల్లా వైద్య అధికారిని మాట్లాడుతూ...మనిషి శరీరంలోని రక్తంలో హిమోగ్లోబిన్ శాతం ఉండవలసిన దానికంటే తక్కువగా ఉండడాన్ని అనీమియా అంటారు. ఈ హిమోగ్లోబిన్ శరీరంలోని మెదడుకు ఇతర భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేస్తుంది అన్నారు. అందుకే రక్తం లోని హిమోగ్లోబిన్ ప్రాణదాత అని, స్త్రీలలో సగటున 13% హిమోగ్లోబిన్ ఉండాలి అని అన్నారు.జిల్లాలో ఆరోగ్య కేంద్రాల పరిధిలో రక్తహీనత గల వారిని ఎలా అంచనా వేయాలని, వారికి ఎన్ని ఐరన్ పోలిక్ సిరపులు, ఎన్ని మాత్రలు అవసరం అనేది అంచనా వేయడం, ఇండెంటును నమోదు చేయడం, స్టాక్, రికార్డుల నిర్వహణ పై శిక్షణ ఇచ్చారు. స్టాక్ తక్కువ కాకుండా, ఎక్కువ కాకుండా, మందుల గడువులోపు ఎలా వినియోగించు కోవాలి అని, వాటిని నాణ్యత కోల్పోకుండా ఎలా భద్ర పరుచాలో, అనీమియా ముక్త్ భారత్ కార్య క్రమంలో ఫార్మసిస్ట్ ల పాత్ర పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి, సి.హెచ్.ఓ దయామని, ఫార్మసిస్ట్ లు , శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిజమైన పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి,(జనం రిపోర్టర్) : నిజమైన సేవ చేస్తున్న పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం లాంటి వారని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు.చొప్పదండి మండల కేంద్రంలోని హెూలీ షాలోమ్ చర్చ్ లో వాయిస్ ఆఫ్ లవ్ ఫౌండేషన్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 మంది ఉత్తమ పాస్టర్లకు అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఎన్నో రకాల ఇబ్బందులు ఉన్నాయని వాటిని ఎదుర్కొంటూ మంచిని ప్రోత్సహిస్తున్న పాస్టర్లను సన్మానం చేయడం శుభసూచకమని అన్నారు.. ఎన్నో అష్ట కష్టాలు ఎదుర్కొని సేవలో ముందుకు సాగుతున్న సేవకులను సన్మానికి ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు.ఏసుప్రభు ప్రేమ కృపా కనికరం మంచితనాన్ని బోధిస్తూ పాస్టర్లు ముందుకు సాగుతూ ఉంటారని వారిపై కొన్ని సందర్భాల్లో మతోన్మాదులు దాడి చేయడం దురదృష్టకరమని అన్నారు.పాస్టర్లు ప్రపంచ శాంతి కోసం ప్రజల శాంతి సౌభాగ్యం కోసం విరివిగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ ప్రసంగీకులు డాక్టర్ ప్రవీణ్ పగడాల మాట్లాడుతూ క్రైస్తవ్యం పై చాలా మంది చిన్నచూపు చూస్తున్నారని.. దేవుని ప్రేమ తెలుసుకొని అన్ని రకాల ఇబ్బందులు పడుతున్న వారు సహజంగా క్రైస్తవులుగా మారుతారని అన్నారు.. ప్రపంచ క్రైస్తవులంతా శాంతి సమాధాన కోసం సమాజ సేవ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సందర్భంగా 25 మందికి పాస్టర్ పాస్టర్లు పాస్టరోల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎర్రామల్లేశం, బిషప్లు శాంతి కుమార్, అమోస్ , యాది ప్రకాష్, అబ్రహం, వినయ్ సాగర్, శ్యామ్సన్ , ప్రకాష్, కొంతమంది పాస్టర్లు పాల్గొన్నారు.

## జిల్లా నిరుద్యోగ యువకులకు మార్చి 12న. జాబ్ మేళా నిర్వాహన.... జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.

రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 07. పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని పే టీఎం సర్వీస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 12న బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేటిఎం సర్వీస్ సంస్థలో 30 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్ట్ కు 10వ. తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 40 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 12న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7013188805, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు రాజవొమ్మంగి పి హెచ్ సిలో కంటి నిపుణులతో ఉచిత కంటి వైద్య శిబిరం

రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక పి హెచ్ సిలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పి హెచ్ సి వర్గాలు తెలిపారు ఈ సందర్భంగా కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,సమయం శనివారం ఉదయం 9గం.లనుంచి మధ్యాహ్నం 1గం.వరకు కంటి వైద్య శిబిరం ఉంటుందని,కంటి వైద్య నిపుణులతో కంటి పరీక్షలు,అలాగే ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా చేయబడునని, ఈ శిబిరానికి వచ్చి కంటి రోగులు ఆధార్ కార్డు,ఆరోగ్యశ్రీ కార్డు,బ్యాంక్ పాస్ బుక్ తమ వెంట తీసుకురావాలని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com